# పరీక్ష

[చిన్న కథ]

"ఆమెను ఎత్తి కూర్చోబెట్టబోతే ఆమె అతని వళ్ళోపడి మెడను కావలించుకుంది. దైన్యంగా ఆవేదనతో పిలిచే ఆమె పెదవులనూ, రమ్మని పైకి లాక్కునే కళ్ళనూ చూసి రావు (అతడూ మానవమాత్రుడే) ఓర్చుకోలేక పోయాడు. ఇద్దరిలోని కామాగ్ని ఒక్కసారే భగ్గున మండిపోయింది."

రచయిత :

## బూర్గుల రంగనాథరావు,

(సాధన సమితి)

౧

శకుంతలను చూచి ఉండకపోతే రావుగూడా యెంతో రొమాన్సుచేసే వాడు. ఆమె అతనిలోని రొమాన్సునంతా, ఒక్క చుక్క యితరులకు మిగలకుండా, తన మధురవీక్షణాలతో తాగేసింది. అతని శరీరంలో విడివిడిగా ఉండిన ప్రణయమంతా ఘనీభవించింది ఆమె చెక్కిళ్ళలో. ఆమె కనపడితేసరి. ఆమె నడకలో, ఆమె శరీరంయొక్క కదలికలో కళ్లు ఆస్వాదీవం చేసుకునేవాడు. ఆమె పెదవుల ముభావమే అతని హృదయంలోని ప్రణయతంత్రులను మీటింది. మనోహరమైన శకుంతల గళమే అతనికి ప్రేమ మధువును గ్రోలించింది. ఆమెలోని ఆంధ్రత్వమే, ఆమె తియ్యని తెలుగు పలుకులే రావు సర్వశక్తులను స్వాధీనం చేసుకున్నాయి. తనకు సాధ్యమయినంత ప్రయత్నంచేసి, గౌరవప్రద మార్గాలతో ఆమెను సమీపించి ఆమెను తన రాణిగా చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు.

శకుంతల సహజంగా అందరు అమ్మాయిలు వాంఛించినట్లే తానూ రావును వాంఛించింది. అంతే! కేవలం ఒక క్షణం ఆమె హృదయంలో బయలుదేరి మరుక్షణమే నిరాశాసముద్రంలో మునిగిపోయింది. హిమాలయపర్వతశిఖరాగ్రం ఎక్క ప్రయత్నించే కుంటివానిమాదిరి ఒక్కసారు అనుకొని ఊరుకుంది. ప్రయత్నం యెట్లాపోయినా అసలు యింకోసారైనా రావు విషయం తలపెట్టలేదు. ఆమెకు తెలుసు తానెంత అందంగా ఉందో! ఎంత సోషల్ స్టేటస్ తనకు ఉందో. ఇతర విద్యార్థినులతో తాను పోల్చుకొని చూస్తే యేమూలా?

ఒక సామాన్య కుటుంబానికి చెందిన ఆంధ్రయువతి. ఆమెతండ్రి యేదో గుమాస్తా ఉద్యోగం చేస్తున్నాడు. వాళ్ళఊరు అసలు గుంటూరు. సుమారు పాతికేళ్ళనుంచి పూనాలోనే ఉద్యోగంచేస్తూ మిలటరీ అకౌంట్సుఆఫీసులో పనిచేస్తున్నాడు. ఇంకా సెకండ్ గ్రేడ్‌లోనే ఉన్నాడు పాపం! అతని భార్యకు సుమారు ముప్ఫైనాల్గు సంవత్సరాలుంటాయి. కూతురుకు పదునెనిమిది. ఆతనికి నలభైయేళ్ళకన్న యెక్కువ ఉండవు. ఈముగ్గురే వారికుటుంబంలో ఉన్నవాళ్ళు. ఒక్కతే కూతురు గాబట్టి చాల గారాబంగా పెరిగింది. తమకు కలిగిందాంట్లోనే ఆమె తలిదండ్రులుగూడా యేలోపం చేయలేదు. బాగాచదివించి తమవద్దనే అల్లుణ్ణీ, కూతురునీ ఉంచుకోవాలనుకున్నారు. సహజంగా తెలివిగలది గాబట్టి, యింట్లో చాల శ్రద్ధతీసుకొనేవారు గాబట్టి, శకుంతల త్వరత్వరగా పరీక్షలలో ప్యాసవుతూ యిప్పుడు జూనియర్ బి. ఏ. క్లాసులో చదువుతోంది ఫర్గూసన్ కాలేజిలో. ఎక్కువ బహుమతులు, తరగతిలో అగ్రస్థానం మొదలైనవేవీ లేకున్నా, మామూలు విద్యార్థినులకన్న చురుకైనదనే అనాలి.

## ౨

శకుంతలకు అన్నివిధాల విరుద్ధంగా ఉంది కుముదిని ఫడ్కే. ఆంగ్లేయఫక్కీలో అలంకారం! ముట్టుకుంటే మాసిపోయేటంత తెల్లగా ఉంటుంది. విశాలమైన కళ్ళలో పసుపునీలిమంతో కూడిన కనుపాపలు (పిల్లికళ్లు) మిక్కిలి ప్రాముఖ్యంగా ఉంటాయి. ఎత్తైన ఆకారం నొక్కులు నొక్కులుగా పొడుగుపాటి జడను యింకా చౌరాలు పెట్టి మోకాళ్లదాకా వ్రేలాడ వేసుకుంటుంది. లోపల లంగా కట్టుకోని దానిచుట్టూ సన్నని చీరకట్టుకుని నగ్నత్వంకన్నా అధ్వాన్నంగా బ్లౌజును ధరిస్తుంది. పెద్ద క్రైస్లర్ కార్లో వస్తుంది కాలేజికి. ఒకోనాడు యెవరితోనో మోటారుసైకిల్ మీద వస్తుంది. పూనా సమీపంలోని యేదో స్టేటుయొక్క ప్రధానామాత్యుని కూతురు. కాలేజిలోకల్లా ఆమే అగ్రగణ్యురాలు ఫ్యాషన్లో, గొప్పతనంలో, రసికత్వంలో. పైకి చాలామంది ఆమెను స్తోత్రంచేసేవాళ్లు. కాని అసహ్యించుకునేవాళ్ళు కూడా లేకపోలేదు ఆమె సహాధ్యాయినుల్లో.

శకుంతల మాత్రం ఆమె విషయం యేమీ మంచి అభిప్రాయంకాని దురభిప్రాయంకాని లేకుండా ఉండేది. సుమారు యిరవైయేళ్లుంటాయి కుముదికి, ఇంత చిన్నవయసులోనే ఆమె యెంతో ప్రపంచం చూసింది. ఆమెకు యెందరో స్నేహితులు క్లబ్బుల్లో, కాలేజీల్లో, ప్రొఫెసర్లలో ఉన్నారు. విందులకు, పార్టీలకు కొదువలేదు. ప్రతివారం బొంబాయికి కార్లో వెడుతూంటుంది తన మగస్నేహితులతో. ఒక్కచోట నిలవకుండా తేనెటీగవలె యిక్కడ అక్కడా తిరుగుతూ తన యీడుకు కావలసిన సౌఖ్యాలన్నీ అనుభవించేది.

## 3

ఇంగ్లీషు డిబేటు జరుగుతోంది. రెండువైపుల వాద ప్రతివాదనను సమన్వయించి చర్చ విరమిస్తున్నాడు రావు. ఆవాక్పటిమకు, ఆఅభిప్రాయాలకూ చిత్తరపడిపోయింది కుముదిని. మాట్లాడుతూ, మాట్లాడుతూ రావు శకుంతలవైపు చూడడం చూసిందికాని ఊరికే చూసాడేమో- లేక తక్కిన పిల్లలకు ఆమెకూ ఉన్న భేదం చూస్తున్నాడేమో అనుకుంది.

డిబేటు తర్వాత తన స్నేహితుల్ని కోరి రావును పరిచయం చేయించుకుంది. రావు తన పరిచయంతో ఉబ్బిపోతాడనుకుంది, కాని అతడు మామూలుగా చేయి కలిపి నవ్వి ఊరకున్నాడు. కాని తాను చాలా కలియగలుపుతో ఎంతో చనువుగా మెలిగింది... మరునాడు రావును 'టీ'కి పిలిచింది. రావు కాశ్చర్యం కలిగింది, అయినా తోసివేయలేక, స్నేహితుల ప్రోద్బలంవల్ల 'పార్టీ'కి వెళ్ళడమే కాకుండా తానుగూడా చాలా ఫ్రీగా, రొమాంటిక్‌గా ఉండ ప్రయత్నించాడు. కొంచెం ఊరట కలిగింది కుముదినికి.

## ౪

రావు, ఇటు శకుంతలతోటీ- అటు కుముదినితోటీ చాలా ఫ్రీగా ఉన్నాడు. కుముదిని బలవంతాన, సినీమాలు, టెనిస్, టీపార్టీలు, పిక్నిక్కులు అన్నీ ఆమెతో జరిపాడు. కాని యింటర్వెల్లో మాత్రం శకుంతలతో కలుస్తూ ఉండేవాడు. ఇట్లా నెల పదిరోజులు వెళ్ళిపోయ్యాయి.

శకుంతల, రావు విషయంఅంతా ఓనాడు తల్లితో చెప్పి- తల్లికి, ఆమెద్వారా తండ్రికీ మంచి అభిప్రాయం కలిగించి మర్నాడు తన యింటికి పిలిచింది. రావు శుద్ధ ఆంధ్రాఫ్యాషన్లో వాళ్ళ యింటికెళ్ళి శకుంతల తలిదండ్రులను బాగా ఇంప్రెస్ చేశాడు. ఆమెతల్లికీ, తండ్రికీ- తెలిసిపోయింది -వీరిద్దరు ఒకరినొకరు ప్రేమిస్తున్నారని. వాళ్లు తొందరపడలేదు. వీరిద్దరి మైత్రికి అడ్డూ చెప్పలేదు. శకుంతల తండ్రిమాత్రం రావు విషయం జాగ్రతగా కనిపెడుతున్నాడు.

---

## స్త్రీ

తన్ను ప్రేమించే పురుషుని ప్రేమించకుండే స్త్రీ క్రూరత్వంకంటె అధికమైన క్రూరత్వం మరిఒకటి లేదు. అట్టి స్త్రీవద్ద దయ, దాక్షిణ్యము, సహనము, సానుభూతి మందుకైనా దొరకవు.

... ... ...

ఏ స్త్రీ ఐనా నిన్ను ప్రేమిస్తే నీ ఆత్మ ఆమెస్వాధీనమయ్యేవరకు ఆమెకు తృప్తి వుండదు.

ఆమె అబలకాబట్టి నీమీద అధికారం చెలాయిద్దామనే ఆకాంక్ష ఆమెకు తీవ్రతరమై వుంటుంది.

ఆమె మనస్సు సంకుచితమైంది కాబట్టి నీవు మరి ఒక స్త్రీతో చనువుగా వుండడం ఆమె సహించలేదు.

భౌతికపదార్థాలని గురించి ఆమెకు ప్రలోభం ఎక్కువగా వుంటుంది. ఆదర్శాన్ని గురించి ఆమెకు అంత పట్టింపు వుండదు.

—*Somerset Maugham*

౭

ఒకనాడు రావును డాన్సుకురమ్మని పిలిచింది కుముదిని. 'నాకు రాదని' తప్పించుకోజూస్తే, 'పోనీ మూన్ లైట్ హాయిగా ఉంది! నాతో డ్రైవ్ కి రండి!' అని బలవంతాన తన కార్లో వేసుకొని లోనావాలా వైపు పరిగెత్తింది కుముదిని. అక్కడ యిదివరకే ఓ హోటలుకు ఫోన్ చేసి అన్నియేర్పాట్లు చేసింది. కారును తానే డ్రైవ్ చేస్తూ తన ఆర్టును గురించీ- తన సంపద, ఐశ్వర్యం గురించీ- తను యెంతమంది రాకుమారుల ఆఫర్సు తోసేసిందీ చెప్పుకొస్తూ రావుకు మరీ దగ్గరగా జరగటం ప్రారంభించింది. ఎంతోమందిని చూచినా రావును చూశాక తనహృదయం మారిందనీ, తనలోని స్త్రీత్వం అప్పుడే వికసించిందనీ, తను పూర్తిగా రావుచేత పరాజితురాలైందనీ...యేమేమో చెప్పి రెండు కన్నీళ్ళుగూడా జార్చింది. రావుకు ఆమె సంగతి యిదివరకే తెలుసాయె; అతనికి ఆశ్చర్యం, కోపం, జాలి ఒక భావం మీద యింకోభావం కలుగుతోంది. ఆమె గొప్పతనం, ఆనాటి ఆమె అలంకారం అతనికి వెగటెత్తించింది...హోటల్ చేరుకున్నారు. బీర్, పేస్ట్రీకి ఆర్డరు యిచ్చింది. బలవంతాన తాగాడు రావుకూడా. సోఫాలో రావు, కుముదినీ కూర్చున్నారు.

రావు సిగరెట్టును వెలిగిస్తూ కుముదిని- 'నిజంగా రావ్! నాకీజీవితంతో విసుగొచ్చేసింది. ఇహ సెటిల్ అయిపోవాలె! మాముసలాడు (తండ్రి) గోల చేస్తున్నాడు.' అంది.

'అవును, నీకేంతక్కువ? పెళ్ళి చేసుకో!'

'మరి ప్రేమించాలా? ఎవణ్ణయినా కట్టుకోమంటావా?'

'అబ్బే! నీవు ప్రేమించినవాడినే పెళ్ళాడు!'

'నే నెవరినీ ప్రేమించలేదు' అని నవ్వుతూ రావు మొహంమీద సిగరెట్టు

పాఠకులు పరిష్కరించవలసిన సమస్య!

# ఈ ముగ్గురిలో రాజు ఎవరు?

ఒక రాజునకు ముగ్గురు కుమారులు కలరు. ఆ రాజు తన ముగ్గురు కుమారులను సమాన ప్రేమతో చూచుచుండెను. రాజు ముసలివాడై మంచముపట్టెను. ఇంక కొలది దినములలో ఆతడు ఈ లోకమును వీడవలసియుండెను. రాజునకు ముగ్గురు కుమారులయందును సమాన ప్రేమయుండుటచే రాజ్యము నెవరికిత్తునా యని అనేకవిధముల తలచుచుండెను.

చిట్టచివరకు ఒక దినమున తన కుమారులను పిలచి 'నాయనలారా! మీలో ఎవరేని ఒక్కరు మాత్రమే రాజుగా కావలసియున్నది. అందుచే మీలో మిక్కిలి సోమరులెవరో వారిని రాజుగా చేయదలచితిని. కాబట్టి మీసోమరితనమును తెలియజేయు మీమీ పనులను తెల్పుడు' అనెను.

అంత పెద్దకుమారుడు 'ఐతే రాజ్యము నాదే! ఏలనన? నేను నిద్రించబోవు సమయమందు ఏదేని నా కనురెప్పల మధ్యపడి రెప్పలు మూయుటకు వీలులేనిచో నాకంటిలోపడిన వస్తువును తీసికొనలేనంత సోమరినై కన్నులను తెరచుకొనియే నిద్రపోవుదును.' అనెను.

రెండవకుమారుడు 'తండ్రీ! నేను నిప్పుచెంత కూర్చుండి చలికాచుకొను సమయమున నాకాలివ్రేళ్లు కాలుచున్నను కాలు వెనుకకు లాగుకొనలేనంత సోమరిని. కనుక రాజ్యాధికారమునకు నేనే అర్హుడను' అనెను.

'అతనికంటె ఘనుడు ఆచంట మల్లన్న' అన్నట్లు మూడవకుమారుడు తన ముద్దులొలుకు మాటలతో సగర్వముగ 'రాజా! నేనే రాజును- నా మెడచుట్టును- ఉరిత్రాడును చుట్టి నన్ను ఉరితీయుటకు సిద్ధముగానుండు సమయమందైనను ఎవరేని పదునైన కత్తిని నా చేతియందుంచి నా మెడచుట్టునున్న త్రాడు కోసికొనుమని తెల్పినను ఉరితీయబడుటకేనియు అనుమతింతునుకాని నేను నా చేయి మాత్రము పైకెత్తజాలను,' అనెను.

వీరి మాటలను వినినపిదప ముసలిరాజు రాజ్యము, ఏకుమారుని కిచ్చెనో తెల్పగలరా?

—ఆంధ్ర రంగారావు,
(హాల్. ఐ. యుక్స్.)

పొగ వదిలి బిస్కెట్ ముక్క నోట్లో కుక్కి 'నిన్ను పెళ్లాడ్తా' అంది పెద్దగా నవ్వుతూ.

'అబ్సర్డ్... నా పెళ్లయింది!' అన్నాడు రావు.

'నాన్సెన్స్... నాకంతా తెలుసు ...అశకుంతల...' అని కుముదిని అంటూంటే అర్ధోక్తిలో నేరావు పెద్దగా నవ్వుతూ వెటకారంగా 'శకుంతలతో పాటు నీవూ ఫూల్ అవుతావనుకొంటే ...ఛా! శకుంతలనేమిటి, నేను ప్రేమించడమేమిటి? పైగా పెళ్లాడడంకూడా నా ఆకాంక్షమ్మనుకు?' అన్నాడు.

అప్పటికే కుముదినికి బాగా మత్తెక్కింది. తేరిపార చూస్తూ, 'నిజంగానే! ...మరి నీవెవరిని ప్రేమించావు? అంది. 'ఎవర్నీ లేదు యింకా...' అని రావు అనగానే అమాంతంగా రావు మోకాళ్ళమీద తన తలను ఆనించి, బలంకొద్దీ అతని వీపును లాక్కుంటూ, 'రావ్! నిన్ను నేను నిజంగా ప్రేమించాను. నీవు తప్ప నాకు మరో ప్రపంచం లేదు', అంది.

దీర్ఘమైన ఆమె శిరోజాలు మెడకు రెండుప్రక్కల ప్రవహిస్తూన్న రెండు జడల్లోనుంచి చీకట్లవలె క్రమ్ముకొస్తున్నాయి, పెయింట్ చేసిన పెదవులను కప్పివేస్తూ. ఆమెరికానుంచి డైరెక్టుగా తెప్పించుకున్న, ఆమె బాడీలోనుంచి నును పైన రొమ్ములు వడలువడులుగా రావు మోకాళ్ళను తాకుతున్నాయి...

రావు ఆమె నిట్టూర్పులనూ, కళ్ళలో నీరును భరించలేక పోయ్యాడు. ఆమెను యెత్తి కూర్చోబెట్టబోతే ఆమె అతని వళ్ళోపడి మెడను కౌగలించుకుంది, దైన్యంగా, ఆ వేదనతో పిలిచే ఆమె పెదవులనూ, 'రమ్మ'ని పైకిలాక్కునే కళ్ళనూ చూసి, రావు (అతడూ మానవమాత్రుడే) ఓర్చుకోలేకపోయాడు. ఇద్దరిలోని కౌమార్గ్ని ఒక్కమారే భగ్గున మండి పోయింది.

౬

ప్రొద్దున సుమారు యెనిమిదైవుంటుంది. కుముదిని కింకా మెలకువరాలే. గాఢనిద్రలో ఉంది యింకా. రావు మేల్కొన్నాడు. తాను ఏమిచేసింది, యెటువంటి పరిస్థితిలో ఉన్నదిఊహించుకుంటే అతనిగుండె బద్దలయిపోయింది. త్వరత్వరగా ఈ క్రింది ఉత్తరంముక్క అచటి, ఒక పత్రిక కాగితంలో, ఒకవైపు కాలీగా ఉంటే, రాసి పెట్టి, లోనావాలా స్టేషన్‌కు వచ్చి ట్రెయిన్‌లో పూనా వచ్చేశాడు.

లేచి కుముదిని జాబు చూసుకుంది.

'కుముదినీ దేవీ!

నాకు చాలా కష్టంగా ఉంది. మీ నిద్రను భంగంచేసి మీకు చెప్పకుండా వచ్చేసినందుకు. క్షమించండి... నాతో మీ వివాహం జరగడం అసంభవం... నాకూ, శకుంతలకూ వచ్చేనెలలోనే పెళ్ళి కాబోతూన్నది. ఇదివరకే మా హృదయాలను యెడతెగని ప్రేమబంధం కట్టివేసింది. మీరు మా వివాహాన్ని యేవిధంగానైనా ఆపజాలరు. ఒక వేళ మనం ముగ్గురం చచ్చి పెద్ద ట్రాజెడీ కావాలనుకుంటే మీ రానీచమైన పనికి పూనుకుంటారు! ... ఎవరినైనా మీ మహారాష్ట్రుల్లోనే ప్రేమించి పెళ్ళిచేసుకోండి. సుఖించండి! గడచిన మీ జీవితమంతా ఒక స్వప్నమనుకొని క్వినైన్ బిళ్ళవలె మింగి మరచిపొండి. మనం లోనావాలాకు వచ్చిన సంగతే మరువాలి...ఆ సంగతి నే నెవరితోనూ చెప్పను. ఇక నన్ను మరచిపొండి... ఇంతే.

ఇట్లు
మీ శ్రేయోభిలాషి
రావు.'

# ప్రస్తుతయుద్ధం : జంతువుల ఉపయోగం

ఇది యంత్రయుగం.

ఇప్పటి యుద్ధమంతా కేవలం యంత్రాల సాయంతోనే జరుగుతూవుంది.

ఐనప్పటికి మానవుడికి ఈ యుద్ధంలో జంతువుల ఉపయోగంలేకుండా వుండటంలేదు.

ఈ యుద్ధంలో గుర్రాల ఉపయోగం అంతగా లేకపోయినా కంచరగాడిదల ఉపయోగం ఎక్కువగానే వుంటూవుంది.

టెలిగ్రాఫ్, వైర్‌లెస్‌లు ఎంత అభివృద్ధి పొందినా వార్తా సంగ్రహణ విషయంలో పావురాలు ఇంకా విరివిగా ఉపయోగిస్తూనే వున్నాయి.

కంచరగాడిదలు, పావురాలు కాకుండా కుక్కలుకూడా ఇప్పుడు యుద్ధరంగాల్లో ఉపయోగింపబడుతూ వున్నాయి.